కర్నాటక ప్రభుత్వం

# పసిడి తెలుగు

## ప్రథమ భాష – తెలుగు

## Telugu First Language

అభ్యాస సహిత పాఠ్య పుస్తకం

**Text Cum Work Book**

భాగం – 2

# 3

మూడవ తరగతి

**Third Standard**

పరిష్కృత ప్రతి

**(Revised)**

© KTBS
NOT TO BE REPUBLISHED

KARNATAKA TEXT BOOK SOCIETY (R.)
6th Cross, Malleshwaram
Bangalore - 560 003.

# పసిడి తెలుగు

## విషయ సూచిక

I1X2X7

| క్ర.సం. | పాఠం పేరు | పుటసంఖ్య |
|---|---|---|
| 11. | రహదారులు - జాగ్రత్తలు | 1 |
| 12. | మిత్రునికి లేఖ | 6 |
| 13. | నక్క - తాబేలు | 11 |
| 14. | సరోజినీ నాయుడు | 17 |
| 15. | సంక్రాంతి | 22 |
| 16. | అల్లూరి సీతారామరాజు | 26 |
| 17. | జానపద గేయం | 31 |
| 18. | హస్తకళలు | 34 |
| 19. | అపకారికి ఉపకారం | 40 |
| 20. | ఐకమత్యం | 45 |
| | అకారాది క్రమంలో పదాలు - అర్థాలు | 50 |

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం -11

# రహదారులు - జాగ్రత్తలు

A1L7V4

మానవుడు నిత్యమూ నిద్రలేచిన దగ్గర నుండి రాత్రి నిద్రించేవరకు అనేక సార్లు అవసరాల నిమిత్తం రహదారిపై ప్రయాణం చేయవలసి వస్తుంది. ప్రయాణంలో అనేక కారణాలవల్ల ఆపదలు సంభవిస్తాయి. ఆపదలు సంభవించకుండా ఉండటానికి ప్రభుత్వం కొన్ని సూచనా ఫలకాలను ఏర్పాటు చేసింది. వాటిని పాటిస్తే ప్రమాదాలనుండి రక్షించుకొనవచ్చును.



NOT TO BE REPUBLISHED @KHBS

రహదారి నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు.

మనం సురక్షితంగా సంచరించడానికి ఉండే నియమాలను రహదారి నియమాలు అంటారు. నియమాలను పాటించడం వలన ప్రమాదాలను నివారించవచ్చు. వాహనాలు, ప్రజలు రక్షణకోసం రహదారుల కూడళ్ళలో అక్కడక్కడ సంకేతాలను, సూచనా ఫలకాలను అమర్చి ఉంటారు. మీరు రహదారి పై ప్రయాణం చేసే సమయంలో వీటిని చూసి ఉంటారు. వీటిలో కొన్నింటిని గురించి తెలుసుకొందాం.

## రంగు దీపాల గుర్తులు :

రహదారులు కలిసే స్థలాన్ని కూడలి లేదా వృత్తం అంటారు. పట్టణాలలో ప్రజలను, వాహనాలను నియంత్రించేందుకు వృత్తాలలో మూడు రంగుల సంకేత దీపాలుంటాయి.



సంకేతదీపంలో ఎరుపు రంగు "నిలవడం" పసుపురంగు "సిద్ధమవడం", పచ్చరంగు "వెళ్ళడం" అని సూచిస్తుంది. ఎల్లప్పుడు సంకేత దీపాల సూచనలను పాటించి, రహదారి దాటాలి. త్వరపడి రహదారి దాటితే ప్రమాదాలు జరుగుతాయి.

**పాదచారులు అనుసరించవలసిన రోడ్డు నియమాలు:**

- పాదచారులు సురక్షితంగా రహదారి దాటడానికి రహదారిపై తెల్లపట్టీ గీచిన భాగముంటుంది. పాదచారులు ఆకుపచ్చ సంకేతదీపం వెలిగినప్పుడు జీబ్రా పట్టీ పై రహదారి దాటాలి.
- చిన్న ఊర్లలో, సంకేతదీపాలు లేని చోట రహదారి ఎడమ, కుడి రెండువైపుల చూసి, వాహనాలు లేనప్పుడు నిదానంగా రహదారి దాటాలి.
- పాదచారులు రహదారికి ప్రక్కనున్న పాదచారి మార్గంలోనే నడవాలి.
- వాహనాలు వెళ్ళేటప్పుడు ఎక్కరాదు, దిగరాదు. రహదారి నియమాలను పాటిస్తే ప్రమాదాలలో చిక్కుకోం.

రహదారి వెంట ఉన్న కొన్ని సూచనాఫలకాలు అవసరమైన సమాచారాన్ని తెలియచేస్తాయి. వాటిలో కొన్నింటిని గూర్చి తెలుసుకొందాం.



: ఈ ఫలకను చూడగానే రహదారి ఉబ్బుగా ఉంది మీ వాహన వేగాన్ని తగ్గించండి అనే సూచన తెలియ చేస్తుంది.



: ఈ గుర్తు చూడగానే మనం రహదారి పైన ఎడమవైపు ప్రయాణం చెయ్యాలి అని సూచిస్తుంది.



: ఈ ఫలకను చూడగానే ముందు పాఠశాల ఉంది, మీ వాహన వేగాన్ని తగ్గించండి అని తెలియ చేస్తుంది.

©KTBS NOT TO BE REPUBLISHED



: రైలుపట్టాలు ఉన్నాయి. రైలుగేటుతీసి ఉందా, మూసి ఉందా అని దృఢపరచుకొని ప్రయాణించండి అని తెలుపుతుంది.



: ముందు వంతెన కలదు. వాహన వేగం తగ్గించి ప్రయాణం చెయ్యాలి అని సూచిస్తుంది.



: ఈ ఫలకను చూడగానే ఆసుపత్రి ఉంది అని తెలుస్తుంది.

ఈ విధంగా అయా స్థలాలకు తగినట్లు సూచనాఫలకలు అమర్చబడి ఉంటాయి. దానిని గమనించి ప్రయాణం చెయ్యండి. ప్రమాదాల నుండి తప్పించుకోండి.

"నిదానమే ప్రధానం, అతివేగం ప్రమాదం."

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు.**

రహదారి, ప్రయాణం, ఫలకలు, సురక్షితం, వృత్తం, సంకేతం, పాదచారులు

**2. పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| 1. పాదచారులు | = | కాలినడకతో నడిచేవారు. |
| 2. ఆపదలు | = | కష్టాలు |
| 3. రక్షించు | = | కాపాడు |
| 4. సంకేతం | = | గుర్తు |
| 5. ప్రమాదం | = | అపాయం |

©KTBS NOT TO BE REPUBLISHED

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. రహదారి నియమాలంటే ఏమిటి?

జ: .................................................................................................

2. ప్రమాదాలను ఎలా నివారించవచ్చు?

జ: .................................................................................................

3. వృత్తం అని దేనిని అంటారు?

జ: .................................................................................................

4. మూడు రంగుల సంకేత దీపాల పేర్లేమి?

జ: .................................................................................................

5. పాదచారులు రహదారి పై ఏ వైపు నడవాలి?

జ: .................................................................................................

**4. కింది వాటిని జతపరచండి.**

| అ | ఆ |
|---|---|
|  | రైలు పట్టాలు |
|  | పాఠశాల |
|  | వంతెన |
|  | ఎడమవైపు |
|  | వాహన వేగం |

@KTBS NOT TO BE REPUBLISHED

5. **కింది సంకేతఫలకాలు మీ ఊరిలో ఎక్కడెక్కడ ఉండవచ్చునో రాయండి.**



6. **కింది ఖాళీలను సరియైన పదాలు ఎన్నుకొని నింపండి.**

(నిలవడం, ప్రమాదం, ఎడమవైపు, తగ్గించి, ఎక్కరాదు)

1. వాహనాల వేగం............ప్రయాణం చెయ్యాలి.
2. రహదారి పై...............నడవాలి.
3. వాహనాలు బయలుదేరునప్పుడు................., దిగరాదు
4. ఎరుపు రంగు..................సూచిస్తుంది.
5. తొందరిపడి రహదారి దాటితే...............జరుగుతుంది.

7. **కింది వాక్యాలను సరైన క్రమంలో రాయండి.**

***ఉదా:*** ఫలకాలను ఉంటారు సూచనా అమర్చి
సూచనాఫలకాలను అమర్చి ఉంటారు.

1. దీపాల గుర్తులు రంగు.

జ: ...........................................................................................

2. తెల్ల రహదారిపై పట్టీగీచి ఉంటుంది.

జ: ...........................................................................................

3. దాటాలి రహదారి నిదానంగా.

జ: ...........................................................................................

4. సూచిస్తుంది రంగు వెళ్ళటం ఆకుపచ్చ.

జ: ...........................................................................................

✽✽✽✽✽

NOT TO BE REPUBLISHED
@KTBS

పాఠం - 12

# మిత్రునికి లేఖ

U5U5Z9

బెంగళూరు

20-02-2012

ప్రియమైన మిత్రుడు ప్రహ్లాదకు,

నేను క్షేమం, నీవు కూడా క్షేమమని తలుస్తున్నాను. పరీక్షలు దగ్గర పడుతుండడంతో నేను బాగా చదువుతున్నాను. పరీక్షల తరువాత 50 రోజులు సెలవులు వస్తాయి. అందువల్ల సెలవుల వ్యవధిని చక్కగా వినియోగించదలచుకున్నాను. ఈ సారి పది రోజుల పాటు మా బంధువులను చూసి రావడానికి చెన్నై వెళ్ళాలనుకున్నాను.

చెన్నైలో చూడదగిన చారిత్రాత్మక ప్రదేశాలను, మెరీనా బీచ్‌ను చూస్తాను. తిరిగి బెంగళూరు వచ్చాక, వేసవి క్రీడా శిబిరానికి వెళ్ళి, క్రీడలలో నైపుణ్యం సాధించదలచాను. సాయంత్రం వేళలలో గ్రంథాలయాలకు వెళ్ళి, పుస్తకాలు చదవడంలో సమయాన్ని సద్వినియోగం చేయదలచాను. నీవు వేసవి సెలవుల్లో ఎలా సమయాన్ని గడపదలచావో తెలియజేస్తూ లేఖ రాయగలవని ఆశిస్తున్నాను.

మీ అక్కా, తమ్ముడు ఎలా ఉన్నారు? మీ అమ్మా, నాన్నలకు నా నమస్కారాలు తెలియజేయి. నీ ఉత్తరం కోసం ఎదురు చూస్తుంటాను.

ఇట్లు,
నీ ప్రియ మిత్రుడు
జి. అక్షయ్

చిరునామా :

జి. ప్రహ్లాద,

శెట్టిపల్లి, సంబేపల్లి (మండలం)
వై.యస్.ఆర్. కడప జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 516 214

NOT TO BE REPUBLISHED ©KTBS



బెంగుళూరు,
20-02-2012

ప్రియమైన మిత్రుడు ప్రహ్లాదకు,

నేను క్షేమం, నీవు కూడా క్షేమమని తలుస్తున్నాను. పరీక్షలు దగ్గర పడుతుండడంతో నేను బాగా చదువుతున్నాను. పరీక్షల తరువాత 50 రోజులు సెలవులు వస్తాయి. అందువల్ల సెలవుల వ్యవధిని చక్కగా వినియోగించుకోవాలనుకుంటున్నాను. ఈ సారి పది రోజుల పాటు మా బంధువులను చూసి, రావడానికి చెన్నై వెళ్ళాలనుకున్నాను.

చెన్నైలో చూడదగిన చారిత్రాత్మక ప్రదేశాలను, మెరీనా బీచ్‌ను చూస్తాను. ఆపై బెంగుళూరు వచ్చాక వేసవి క్రీడా శిబిరానికి వెళ్ళి క్రీడలలో నైపుణ్యం సాధించదలచాను. సాయంత్రం వేళలలో గ్రంథాలయాలకు వెళ్ళి పుస్తకాలు చదవడంలో సమయాన్ని సద్వినియోగం చేయదలచాను. నీవు వేసవి సెలవులలో ఎలా సమయాన్ని గడపదలచావో తెలియజేస్తూ త్వరగా రాయగలవని ఆశిస్తున్నాను.

మీ అక్క, తమ్ముడు ఎలా ఉన్నారు?



మీ అమ్మా, నాన్నలకు నా నమస్కారాలు తెలియజేయి. నీ ఉత్తరం కోసం ఎదురు చూస్తుంటాను.

ఇట్లు
నీ ప్రియ మిత్రుడు
జి. అక్షయ్

నా చిరునామా!
జి. అక్షయ్ సాయి రెడ్డి
7వ తరగతి
శేషాద్రిపురం పబ్లిక్ పాఠశాల
యలహంక ఉపనగర
బెంగుళూరు - 560106.

POST CARD पोस्ट कार्ड
प्र.मु./SPP/HYD - 2010

Philately: King Of Hobbies
COLLECT INDIA POSTAGE STAMPS
CONTACT Nearest Philatelic Bureau

भारत INDIA 50
महात्मा गाँधी MAHATMA GANDHI

TO
జి. ప్రహ్లాద రెడ్డి
S/o. జి. దేవేంద్ర రెడ్డి
శెట్టిపల్లి (పోస్టు)
సంబేపల్లి (మండలం)
వై.యస్.ఆర్ కడప (జిల్లా), AP

पिन PIN 516214

(इस लाइन के नीचे न तो लिखें और न ही मुद्रित करें Do not write or print below this line)

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

1. కొత్తపదాలు.

మిత్రుడు, క్షేమం, వ్యవధి, వినియోగం, మెరీనాబీచ్, క్రీడలు, శిబిరం, గ్రంథాలయం, సద్వినియోగం, ఆశిస్తున్నాను.

2. కఠినపదాలకు అర్థాలు.

మిత్రుడు = స్నేహితుడు; వ్యవధి = కాలం; బంధువులు = చుట్టాలు; క్రీడలు = ఆటలు; నైపుణ్యం = నేర్పరితనం; వేళ = సమయం; పఠనం = చదవడం

3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ఎన్ని రోజులు సెలవులు వస్తాయని అక్షయ్ చెప్పాడు?

జ: ..........................................................................................

2. బంధువులను చూడడానికి ఎక్కడికి వెళ్తానని అక్షయ్ ఉత్తరం రాశాడు?

జ: ..........................................................................................

3. చెన్నైలో చూడదగిన స్థలాలు ఏవేవి?

జ: ..........................................................................................

4. కింది వాటిని జతపరచండి.

| | అ | ఆ |
|---|---|---|
| 1. | పోస్టుమ్యాను | రోగి |
| 2. | వైద్యుడు | పొలం |
| 3. | రైతు | కొయ్యపని |
| 4. | వడ్రంగి | నగలు |
| 5. | కంసలి | ఉత్తరాలు |

© KTBS NOT TO BE REPUBLISHED

5. **కింది పదాల మొదటి అక్షరాన్ని బట్టి అక్షర క్రమంలో రాయండి.**

*ఉదా:* కల్పన, చుట్టం, బత్తాయి, రాగి

1. గర్వం, సృష్టి, చైత్రం, పుణ్యం

................. , ................. , ................. , .................

2. శుభ్రం, ఇష్టం, నష్టం, కష్టం

................. , ................. , ................. , .................

6. **కింది పదాలను మీ సొంత మాటలలో రాయండి.**

1. సెలవు : ........................................................................

2. మిత్రుడు : ........................................................................

3. బంధువులు : ........................................................................

4. క్రీడలు : ........................................................................

@KTBS NOT TO BE REPUBLISHED

7. **ఇచ్చిన అక్షరంతో ప్రారంభమయ్యే పదాలు రాయండి.**

| అ | ప | లే | చు |
|---|---|---|---|
| .............. | .............. | .............. | .............. |
| .............. | .............. | .............. | .............. |

8. **కింది పదాలను సరిచేసి రాయండి.**

*ఉదా:* చిత్సకి చికిత్స

1. డుమిత్రు ................................

2. రంబిశి ................................

3. లుక్రీడ ................................

4. గంనియోవి ................................

**9. కార్యాచరణాలు.**

1. నువ్వు చూసిన ఒక ప్రదేశాన్ని గురించి, మిత్రుడికి లేదా మిత్రురాలికి ఉత్తరం రాయి.
2. వేసవి సెలవుల్లో మీరు ఏం చేయాలనుకున్నారో, మీ స్నేహితులతో చర్చించండి.
3. పోస్టాఫీసుకు వెళ్ళండి. అక్కడ జరిగే పనులను గమనించండి.
4. మీకు తెలిసిన వివిధ వృత్తుల వారి పట్టిక తయారు చేయండి.

**10. కింది చిత్రానికి రంగులు వేయండి.**



@KTBS NOT TO BE REPUBLISHED

✽✽✽✽✽

పాఠం -13

# నక్క-తాబేలు

M7S4P1

ఒక చెరువు గట్టున ఒక మర్రి చెట్టు ఉంది. ఆ చెట్టు కింద ఎంతో చల్లగా ఉంటుంది. ఆ చెరువులోని తాబేలు ఒకటి మెల్లగా బయటకు వచ్చి ఆ చల్లని నీడలో హాయిగా తిరుగుతూ వుండేది. ఒక నాడు ఒక నక్క మంచినీళ్ళు తాగాలని చెరువు దగ్గరకు వస్తూ తాబేలును చూసి దానిని చంపి తినాలనుకొన్నది. తక్షణం తాబేలు వీపు పై కాలు పెట్టి నొక్కింది. తాబేలు ప్రమాదం గ్రహించి తలను, కాళ్ళను ముడుచుకొని కదలకుండ మెదలకుండా ఉంది.



నక్కదానిని తినాలని ఎంతో ప్రయత్నించింది. కాని ఎంత కొరికినా పళ్లనొప్పులేకాని, తాబేలు కొరుకుడు పడలేదు. అపుడు తాబేలు “నక్క బావా! నీవు ఇలా ఎంత సేపు కష్టపడినా లాభం లేదు. ఎండ వలన నా శరీరం గట్టిపడి టెంకలాగా మారింది. కొంతసేపు నీళ్ళలో నానబెడితే మెత్తబడతాను. నీవు సులభంగా నన్ను చంపి తినవచ్చు” అని చెప్పింది.

NOT TO BE REPUBLISHED



నక్కకు ఈ ఉపాయం నచ్చింది. వెంటనే దానిని తీసుకెళ్ళి చెరువులో పెట్టి పారిపోకుండా వీపు పై కాలు నొక్కిపట్టి ఉంచింది. కొంచెం సేపు అలా ఉంచి మరలా తాబేలును కొరికి చూసింది. కాని అది అలాగే కొరకరాని కొయ్యలా ఉంది. నక్క కోపంగా ''ఏమే! తాబేలా, నీవు చెప్పినట్లు నీళ్ళలో నాన వేశాను కదా, మరి మెత్తబడలేదేమిటి?'' అని అడిగింది.



''బావగారూ! మీరు చాలా తెలివిగలవారు. నా వీపుమీద కాలునొక్కి పట్టి ఉంచారు.

భయంతో బిగుసుకు పోయాను. కొంచెం వదులు చేయండి త్వరగా నానుతాను'' అని చెప్పింది. నక్క తాబేలుచెప్పింది నిజమే అనుకొని వీపుమీద కాలు తీసింది. తాబేలు గబగబా నీటిలోపల మాయమైంది. నక్క తెల్లబోయి నీరు తాగి 'నక్క జిత్తులన్నీ నా దగ్గరుంటే తప్పించుకు పోయింది తాబేలు బుర్ర' అనుకుంటూ తన దారిన తాను పోయింది.

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు.**

ఒడ్డు, హాయిగా, తక్షణం, ప్రమాదం, గ్రహించి, ప్రయత్నం, కొరుకుడు, కష్టం, లాభం, టెంక, సులభం, ఉపాయం, కోపం, భయం, మాయం.

**2. కఠిన పదాలకు అర్థాలు.**

హాయిగా = ఉల్లాసంగా; తక్షణం = వెంటనే; ప్రమాదం = అపాయం;
టెంక = మామిడి విత్తనం; మాయం = కనబడకుండా పోవడం

**3. కింది పేరాను చదవండి. ఒత్తు పదాలు వెతికి కింద రాయండి.**

హస్తినాపురానికి రాజు ధృతరాష్ట్రుడు. అతనికి వందమంది కొడుకులు. వారిని కౌరవులు అంటారు. వారిలో పెద్దవాడు దుర్యోధనుడు.

పాండురాజు ధృతరాష్ట్రుని తమ్ముడు. పాండురాజుకు ఐదుగురు కొడుకులు. వారిని పాండవులు అంటారు. వారిలో పెద్దవాడు ధర్మరాజు, మధ్యవాడు అర్జునుడు.

1. ................., 2. ................., 3. ................., 4. .................

5. ................., 6. ................., 7. ................., 8. .................

9. ................., 10. .................

@KTBS NOT TO BE REPUBLISHED

**4. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. మర్రి చెట్టు ఎక్కడ ఉంది?

జ: ..........................................................................................

2. చెట్టుకింద ఎలా ఉంటుంది?

జ: ..........................................................................................

3. నక్క తాబేలును చూసి ఏమనుకొన్నది?

జ: ..........................................................................................

4. తాబేలు ప్రమాదం గ్రహించి ఏం చేసింది?

జ: ..........................................................................................

5. తాబేలు శరీరం ఎలా ఉంది?

జ: ..........................................................................................

6. తాబేలు నీటిలో వేసినపుడు మెత్తబడిందా?

జ: ..........................................................................................

7. తాబేలు ఎందుకు బిగుసుకు పోయింది?

జ: ..........................................................................................

8. నక్క కాలు తీయగానే తాబేలు ఏం చేసింది?

జ: ..........................................................................................

**5. పాఠం చదివి, కింద ఇవ్వబడిన ఒత్తులున్న పదాలను రాయండి.**

| ్ట | ్ల | ్డ | ్య | ్చ | ్ర |
|---|---|---|---|---|---|
| ........... | ........... | ........... | ........... | ........... | ........... |
| ........... | ........... | ........... | ........... | ........... | ........... |

NOT TO BE REPUBLISHED @KTBS

**6. ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. చల్లని.................లో హాయిగా తిరుగుతూ వుండేది.
2. తాబేలు వీపు పై.................పెట్టినొక్కింది.
3. ఎంత కొరికినా.................నొప్పులే.
4. భయంతో.................పోయాను.

**7. అవును / కాదు రాయండి.**

1. మర్రి చెట్టు కింద చాలా వేడిగా వుంటుంది. [ ]
2. నక్క తాబేలును తినాలను కొన్నది. [ ]
3. నక్కను చూసి తాబేలు పారిపోయింది. [ ]
4. తాబేలు శరీరం చాలా మెత్తగా వుంది. [ ]
5. తాబేలు తెలివిగా తప్పించుకుంది. [ ]

**8. కింది పదాలను సవరించి రాయండి.**

***ఉదా:*** మరిచెట్టు మర్రిచెట్టు

1. మంచినీళు
2. పమాదం
3. గహించి
4. తకణం
5. చలనినీడ
6. కషపడు

©KTBS NOT TO BE REPUBLISHED

**9. గుంపుకు చెందని పదాలను గుర్తించండి.**

పిల్లి, కుక్క, నక్క,

ఆవు, పాలు, పెరుగు,

మాంసం, పప్పు, మామిడి,

దుంప, ముల్లంగి, మిరప

**10. వ్యతిరేక పదాలు రాయండి.**

| | | |
|---|---|---|
| **ఉదా :** చల్లగ | X | వెచ్చగ |
| కష్టం | X | |
| లాభం | X | |
| గట్టిపడు | X | |
| భయం | X | |

@KTBS
NOT TO BE REPUBLISHED

**11. అడవిలో నివసించే జంతువులను గుర్తించండి.**

మేక, పులి, ఏనుగు, ఆవు, గుర్రం, సింహం, గాడిద

ఎలుగుబంటు, ఎలుక, నక్క, పిల్లి, తోడేలు, కుక్క, చిరుత

✽✽✽✽✽

పాఠం - 14

# సరోజినీ నాయుడు

I4A1D1

సరోజినీ దేవి హైదరాబాదులో 1879 ఫిబ్రవరి 13వ తేదీన జన్మించింది. ఈమె తండ్రి అఘోరనాథ ఛటోపాధ్యాయ, తల్లి వరదసుందరీ దేవి.



సాంప్రదాయ కుటుంబంలో పుట్టిన ఈమె బాల్యం నుండి వినయ విధేయతలు కలిగివున్నది. అతిథి మర్యాదలు అలవాటు అయినాయి.

సరోజిని దేవి అక్షరాభ్యాసం ఆంగ్లంలోనే జరిగింది. ఆమె తన 12వ ఏటనే మద్రాసు మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణురాలైంది.

ఒకరోజు ఉపాధ్యాయుడు ఇంటివద్ద లెక్కలు చేసుకొని రమ్మని చెప్పాడు. సరోజినీదేవికి ఎంత ప్రయత్నించినా ఆ లెక్కలు చేయడం రాలేదు. లెక్కలకు బదులు ఆమె ఆంగ్లంలో చక్కని పద్యాన్ని రాసింది.

ఆ పద్యాన్ని చదివిన ఉపాధ్యాయుడు చాలా సంతోషించి, ఆమెను మెచ్చుకున్నాడు. ఇదే ఆమె కవిత్వ రచనకు మొదటి మెట్టు.

NOT TO BE REPUBLISHED

సరోజినీ దేవి ఉన్నత విద్యను లండన్‌లో అభ్యసించింది. ఆంగ్లభాషలో మంచి కవయిత్రిగా పేరు పొందింది.

ఈమె సంఘసేవకై నడుంకట్టి కులాంతర వివాహాలు చేయించింది. బాల్య వివాహాలను వ్యతిరేకించింది. సరోజినీదేవి గోవిందరాజుల నాయుడును వివాహం చేసుకొని, సరోజినీ నాయుడుగా ప్రసిద్ధి చెందింది. ఈమె గొప్ప వక్త. తన కంఠమాధుర్యంతో **"భారత కోకిల"**గా పేరు గాంచింది.

గాంధీగారి అడుగుజాడల్లో నడచి, రాజకీయాల్లో ప్రవేశించింది. భారత జాతీయ కాంగ్రెస్సుకు అధ్యక్షురాలయ్యింది. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, జైలుకు కూడా వెళ్ళింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి సరోజినీదేవి మొట్ట మొదటి మహిళా గవర్నరుగా నియమింపబడింది. సరోజినీ దేవి భారతీయులందరికీ ఆదర్శప్రాయరాలైన మహిళ.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు.**

సాంప్రదాయం, బాల్యం, వినయవిధేయతలు, అతిథిమర్యాదలు, అక్షరాభ్యాసం, ఉపాధ్యాయుడు, ప్రయత్నం, కవిత్వం, ఉన్నతవిద్య, కవయిత్రి, సంఘసేవ, ప్రసిద్ధి, బాల్యవివాహం, కంఠమాధుర్యం, అధ్యక్షురాలు, ఉప్పుసత్యాగ్రహం, స్వాతంత్ర్యం, గవర్నరు, ఆదర్శప్రాయం

**2. కఠిన పదాలకు అర్థాలు.**

బాల్యం = చిన్నతనం; కులాంతరం = ఇతర కులముల వారితో చేరడం; మాధుర్యం = తీపి; కంఠం = గొంతు; మహిళ = స్త్రీ

**3. ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. మద్రాసు మెట్రిక్ పరీక్షలో ..................
2. ఆంగ్లభాషలో మంచి .................గా పేరుపొందింది.

3. తన కంఠమాధుర్యంతో ....................గా పేరుపొందింది.

4. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని .................... కూడా వెళ్ళింది.

**4. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. సరోజినీ నాయుడు ఎప్పుడు జన్మించింది?

జ: ..........................................................................................................

2. ఆమె తల్లిదండ్రులెవరు?

జ: ..........................................................................................................

3. సరోజినీ దేవి అక్షరాభ్యాసం ఏ భాషలో జరిగింది?

జ: ..........................................................................................................

4. సరోజినీ దేవి ఎవరిని వివాహం చేసుకొంది?

జ: ..........................................................................................................

5. ఆమె జైలుకు ఎందుకు వెళ్ళింది?

జ: ..........................................................................................................

6. ఏ రాష్ట్రానికి ఆమె గవర్నరుగా నియమింపబడింది?

జ: ..........................................................................................................

**5. అవును / కాదు రాయండి.**

1. ఈమె సాంప్రదాయ కుటుంబంలో పుట్టింది. [ ]
2. సరోజినీ దేవి హిందీలో కవిత్వం రాసేది. [ ]
3. బాల్యవివాహాలను ప్రోత్సహించింది. [ ]
4. సరోజినీ దేవి భారతీయులందరికీ ఆదర్శప్రాయం. [ ]

@KTBS NOT TO BE REPUBLISHED

**6. కింది గదుల్లోని అక్షరాలను పదాలుగా కూర్చండి.**

| | | | | |
|---|---|---|---|---|
| స | ఆం | గ్లం | సం | వ |
| ఘు | క | రో | వ | జి |
| యి | ని | త్రి | ము | సే |

1. స ..............................
2. ఆం ..............................
3. సం ..............................
4. క ..............................

**7. కింది పదాలతో వాక్యాలను రాయండి.**

| | | |
|---|---|---|
| సరోజిని | ఫిబ్రవరి 13న | భారతకోకిల |
| | భర్త | వ్యతిరేకించింది |
| | ఉన్నతవిద్య | జన్మించింది |
| | బిరుదు | గోవిందరాజుల నాయుడు |
| | బాల్యవివాహాలను | లండనులో సాగింది. |

1. సరోజిని ఫిబ్రవరి 13న జన్మించింది.
2. ..........................................................
3. ..........................................................
4. ..........................................................
5. ..........................................................

**8. కింది పదాలకు బహు వచనాలు రాయండి.**

1. అక్షరం
2. రచన
3. మహిళ
4. అతిథి
5. పరీక్ష

@KTBS NOT TO BE REPUBLISHED

**9. కింది పదాలలో సరైన పదాన్ని ఎన్నుకొని గీతగీసిన పదానికి బదులుగా రాయండి.**

(వారు, వీరు, ఆమె, అతడు, అది)

***ఉదా:*** సరళ తెలివైన బాలిక. ఆమె తెలివైన బాలిక.

1. సీత చక్కగా పాడుతుంది. ......................................
2. రాజు, రవి స్నేహితులు. ......................................
3. రామయ్య పొలంలో పని చేస్తున్నాడు. ......................................
4. పిల్లి పాలు తాగుతుంది. ......................................
5. విక్రమ్, దీప బడికి వెళ్ళారు. ......................................

@KTBS
NOT TO BE REPUBLISHED

**10. కింది వాటిని విడివిడిగా కింది పట్టికలో రాయండి.**

*మా తోటలో బెండకాయలు, తోటకూర, పొట్లకాయలు, గోంగూర, దోసకాయలు, వంకాయలు, టమోటా, మిరప, చుక్కకూర, కాకర, మెంతికూర, పొన్నగంటి కూర పండిస్తాం.*

| ఆకుకూరలు | కూరగాయలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

✽✽✽✽✽

పాఠం - 15

K2M3E4

# సంక్రాంతి

సంక్రాంతి లేదా సంక్రమణము అంటే మారడం అని అర్థం. సూర్యుడు మేషాది ద్వాదశరాశుల నుండి క్రమంగా పూర్వరాశి నుంచి ఉత్తరరాశిలోకి ప్రవేశించడం సంక్రాంతి. పుష్యమాసంలో హేమంత ఋతువులో శీతలగాలులు వీస్తూ మంచు కురిసే కాలంలో, సూర్యుడు మకరరాశిలోకి మారగానే వచ్చే 'మకర సంక్రాంతి'కి ఎంతో ప్రాముఖ్యం ఉంది. మకర సంక్రాంతి రోజున అంటే జనవరి 14వ తేదీన సూర్యుడు ఉత్తరాయణ పథంలో అడుగు పెడతాడు.



వచ్చింది వచ్చింది సంక్రాంతి
తెచ్చింది తెచ్చింది సరికొత్తకాంతి
దినకరుడు మకరరాశిలో ప్రవేశించగా
అరుదెంచె ఉత్తరాయణ పుణ్యకాలం || వచ్చింది ||

పసుపు కుంకాలతో ముద్దబంతి పూలతో
రంగు రంగుల రంగ వల్లికలతో
గంగిరెద్దుల మేళములతో
హరిదాసుల కీర్తనలతో
ఆనందం తెచ్చింది సంక్రాంతి || వచ్చింది||

గొబ్బిళ్ళతో గుమ్మడి పూలతో
పాడి పంటలతో భోగి మంటలతో
కోడి పందేలతో ఎడ్ల పందేలతో
ముచ్చట గొలపింది సంక్రాంతి || వచ్చింది||

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు.**

గొబ్బిళ్ళు, దినకరుడు, మకరరాశి, ఉత్తరాయణం, పుణ్యకాలం

**2. కఠిన పదాలకు అర్థాలు.**

1. దినకరుడు = సూర్యుడు
2. రంగవల్లికలు = ముగ్గులు
3. సంతృప్తి = సంతోషము
4. పుణ్యకాలం = మంచిరోజులు
5. సరికొత్తకాంతి = కొత్తవెలుగు

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. సంక్రాంతి ఎప్పుడు వస్తుంది?

జ: ......................................................................................

2. హేమంత ఋతువు ఏమాసంలో వస్తుంది?

జ: .................................................................................................

3. సూర్యుడు ఏ రాశిలో ప్రవేశిస్తాడు?

జ: .................................................................................................

4. కీర్తనలు ఎవరు పాడతారు?

జ: .................................................................................................

5. ఏది ఆనందం తెచ్చింది?

జ: .................................................................................................

4. కింది ఖాళీలను సరియైన పదాలతో నింపండి.

1. దినకరుడు .............. ప్రవేశించగా అరుదెంచె .............. పుణ్యకాలం.
2. రంగు రంగుల .............. తో.
3. హరిదాసుల .............. తో.
4. గొబ్బిళ్ళతో .............. పూలతో.
5. పాడి .............. భోగి మంటలతో.

5. కింది వాటిని జతపరచండి.

| | అ | ఆ |
|---|---|---|
| 1. | మకర | ఋతువు |
| 2. | హేమంత | పందెం |
| 3. | కోడి | సంక్రాంతి |
| 4. | పాడి | మంటలు |
| 5. | భోగి | పంటలు |

© KTBS NOT TO BE REPUBLISHED

6. **గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి.**

1. తిథి, వారం, రోజు, సంక్రాంతి.
2. పసిడి, పైడి, పంట, బంగారం.

7. **కింది పదాలకు వచనాలు మార్చి రాయండి.**

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| 1. రోజు | ............................... |
| 2. ........................... | హరిదాసులు. |
| 3. రంగు | ............................... |
| 4. ........................... | కీర్తనలు |
| 5. మేళ | ............................... |

8. **కింది పుష్పంలోని పదాలను గుర్తించి రాయండి.**




సం ....................
హ ....................
పా ....................
పం ....................
గం ....................
మం ....................
భో ....................

✻ ✻ ✻ ✻ ✻

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 16

# అల్లూరి సీతారామరాజు

T4I8R3

- *జి. సుమలత. ఆర్. రెడ్డి*

అవి మనదేశాన్ని ఆంగ్లేయులు ఏలుతున్న రోజులు. ఆ తెల్లదొరలు మనలను బానిసలుగా చూసేవారు. మన సంపదలను దోచేవారు. నానా బాధలు పెట్టేవారు. మనవాళ్ళు విసిగిపోయారు. బాధలుభరించలేక తెల్లవారిని ఎదురించారు. వారిని తరిమెయ్యాలని పోరాటం సాగించారు.



సీతారామరాజు తండ్రి వెంకటరాజు. తల్లి సూర్యనారాయణమ్మ. వెంకటరాజుకు తెల్లదొరలంటే కోపం. తెల్లదొరలను తరిమి వేయాలంటే గుండెబలం, నిజాయితీ, సాహసవంతుడైన నాయకుడు కావాలని అనేవాడు. కాలం గడిచింది. సీతారామరాజు తల్లిదండ్రులు చనిపోయారు. అతడు పినతండ్రి ఇంటిలో చేరాడు. రామరాజుకు ఇంగ్లీషు చదువులు నచ్చక, తరచూ బడి మానేసేవాడు. తండ్రిచెప్పిన విషయాలు ఆలోచించేవాడు. అది చూసి పినతండ్రి కొట్టేవాడు. రామరాజు ఓ రోజు ఊరు వదలి వెళ్ళిపోయాడు.

సీతారామరాజుకు దేశభక్తి ఎక్కువ. తెల్లదొరలను తరిమి, మనదేశానికి విముక్తి కలిగించాలన్న ఆశయంతో ఎన్నో విద్యలు నేర్చాడు. విలువిద్య, కత్తియుద్ధం నేర్చుకొని మన్యం అడవులు చేరాడు. అక్కడి కోయవాళ్ళు తెల్లదొరలు పెట్టే హింసలు సీతారామరాజుతో చెప్పారు. కోయవారి సహాయంతో తెల్లవారిపై అనేకసార్లు తిరుగుబాటు చేశాడు.

© KTBS
NOT TO BE REPUBLISHED

తెల్లవారికి భారతదేశం వదలి పోండి అని ఉత్తరాలు రాసేవాడు. వారికి పక్కలో బల్లెం అయినాడు. సీతారామరాజు అనుచరులైన మల్లుదొర, అగ్గిరాజును బంధించి, అల్లూరి సీతారామరాజు ఆచూకీ చెప్పమని నానా హింసలు పెట్టారు. అది చూసి సీతారామరాజు సహించలేక పోయాడు.‘‘నేను ఫలానాచోట చెట్టు కింద ఉంటాను, రండి’’ అని తెల్లవారికి ఉత్తరం పంపాడు. దానితో పోలీసులు ఆయనను బంధించి, చెట్టుకు కట్టివేశారు.

‘‘తప్పయిందని ఒప్పుకో నీకు శిక్ష తగ్గుతుంది’’ అన్నారు. ‘‘నేను నేరం చేయలేదు. నేను ఒప్పుకోను’’ అని పులిలా తల విసిరాడు సీతారామరాజు. ‘‘మీరు మాదేశం వదలిపోండి. మా దేశం మాకు కావాలి, మేం మీ బానిసలం కాము’’ అన్నాడు. ‘‘నన్ను చంపినా పోరాటం ఆగదు. వేలకొద్దీ సీతారామరాజులు పుట్టి పోరాటం జరుపుతారు, మిమ్మల్ని తరిమి కొడతారు’’ అని గర్జించాడు. ‘‘వందేమాతరం, వందేమాతరం’’ అని నినాదాలు చేశాడు. పోలీసులు తుపాకులు పేల్చారు. సీతారామరాజు ‘‘వందేమాతరం’’ అంటూ చనిపోయాడు. ఒకమహావీరుడు మరణించాడు. సీతారామరాజు తెల్లవారిని గడగడలాడించిన ఒక మహాశక్తి. అతడి నరనరాల్లో నినదించింది దేశభక్తి.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు.**

బానిసలు, పోరాటం, నిజాయితీ, విముక్తి, తిరుగుబాటు, బల్లెం, హింస, వీరుడు, అనుచరులు, శిక్ష, బానిసలు, నినాదాలు.

**2. కఠినపదాలకు అర్థాలు.**

తెల్లదొరలు = ఆంగ్లేయులు; ఆశయం = కోరిక; సాహసం = ధైర్యం; నేరం = తప్పు; మరణించుట = చనిపోవుట; నినాదాలు = విప్లవ నాదాలు

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. సీతారామరాజు తల్లిదండ్రుల పేరేమిటి?

జ: ..........................................................................................

2. సీతారామరాజు ఎవరి దగ్గర పెరిగాడు?

జ: ..........................................................................................

3. సీతారామరాజు ఏయే విద్యలు నేర్చుకొన్నాడు?

జ: ..........................................................................................

4. సీతారామరాజు అనుచరులు ఎవరు?

జ: ..........................................................................................

5. సీతారామరాజు ఏమని నినాదాలు చేశాడు?

జ: ..........................................................................................

**4. కింది ఖాళీలను పూరించండి.**

1. తెల్లదొరలు మనలను ................గా చూసేవారు.
2. వెంకటరాజుకు ................ అంటే కోపం.
3. రామరాజుకు ఇంగ్లీషు చదువులు నచ్చక తరచూ ........... మానేసేవాడు.

**5. కింది పదాలను సొంత వాక్యాలలో రాయండి.**

1. హింస

..........................................................................................

2. బంధించు

..........................................................................................

3. గర్జించు

..........................................................................................

4. దేశభక్తి

..........................................................................................

@KTBS NOT TO BE REPUBLISHED

**6. కింది వాటిలో సరి "✓", తప్పు "✗" లను గుర్తించండి.**

1. సీతారామరాజు విలువిద్య, కత్తియుద్ధం నేర్చుకొన్నాడు. [ ]
2. సీతారామరాజు తండ్రికి తెల్లదొరలంటే ఇష్టం. [ ]
3. సీతారామరాజు "వందేమాతరం" అని నినాదాలు చేశాడు. [ ]
4. పోలీసులు సీతారామరాజును బాణాలతో చంపారు. [ ]

**7. కింది పదాలలో సరైన పదాన్ని గుర్తించి, బ్రాకెట్టులో రాయండి.**

1. శమస్య, సమస్య, సమశ్య [ ]
2. రక్సన, రక్షన, రక్షణ [ ]
3. సత్రువులు, శత్రువులు, షత్రువులు [ ]
4. బటులు, భటుల్లు, భటులు [ ]
5. ఆశ్చర్యం, అచ్చర్యం, ఆష్చర్యం [ ]

©KTBS
NOT TO BE REPUBLISHED

**8. సూచించినట్లు రాయండి.**

*మాదరి:* దేశం దేశాన్ని

1. పోరాటం
2. కోపం
3. సాహసం
4. యుద్ధం
5. సహాయం

**9. కింది పదంలోని ప్రతి అక్షరంతో మొదలయ్యే పదాలు రాయండి.**

| **వందేమాతరం** |
|---|

వం : వందనం , వంకాయ

దే : .................. , ..................

మా : .................. , ..................

త : .................. , ..................

రం : .................. , ..................

**10. కింది పదాలకు బహువచన రూపాలు రాయండి.**

*ఉదా:* రోజు రోజులు

1. అడవి
2. గాయం
3. సంవత్సరం
4. చెట్టు

**11. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న విప్లవకారుల గురించి తెలుసుకోండి. [ఉపాధ్యాయుల సహాయంతో]**

✻✻✻✻✻

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 17

# జానపద గేయం

D8R6V8

కంచికి పోతావా కిష్టమ్మా, ఆ
కంచివార్తలేమి కిష్టమ్మా
కంచిలో ఉన్నది అవ్వా ఆ
అవ్వ నాకు పెట్టుబువ్వా

బువ్వా ఉన్నదిగాని కిష్టమ్మా, నీకు
కూర యెక్కడిదోయి కిష్టమ్మా
తోటలో ఉన్నది బీర, ఆ
బీర నాకు పెట్టు కూర

బువ్వ తిందువు గాని కిష్టమ్మా, నీకు
ఆవూళ్ళో పనియేమి కిష్టమ్మా
అక్కడ ఉన్నది అమ్మా, నేను
మొక్కి వత్తును కామాక్షమ్మా

© KTBS NOT TO BE REPUBLISHED



## అభ్యాసాలు

**1. కఠిన పదాలు.**

కిష్టమ్మా, బువ్వ, అవ్వ, మొక్కు, కామాక్షమ్మా

**2. కఠిన పదాలకు అర్థాలు.**

బువ్వ = అన్నం; వార్తలు = విశేషాలు

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. కిష్టమ్మ ఎక్కడికి వెళ్తానంది?

జ: ....................................................................................................

2. కంచిలో ఎవరున్నారు?

జ: ....................................................................................................

3. అవ్వ కిష్టమ్మకు ఏమి పెడుతుంది?

జ: ....................................................................................................

4. కిష్టమ్మ ఎవరికి మొక్కబోతుంది?

జ: ....................................................................................................

**4. కింది ఖాళీలను సరియైన పదాలతో నింపండి.**

1. అవ్వ నాకు పెట్టు .............
2. కూర ...............దోయి కిష్టమ్మా
3. బీర ...............పెట్టు కూర.
4. ఆవూళ్ళో............కిష్టమ్మా.

@KTBS NOT TO BE REPUBLISHED

5. కింది పదాలును సరిచేసి వాక్యాన్ని రాయండి.

ఉదా: | ఉన్నది | అమ్మ | అక్కడ | అక్కడ అమ్మ ఉన్నది.

| | | | |
|---|---|---|---|
| 1. | ఉన్నది | కంచిలో | అవ్వ |
| 2. | పెట్టుకూర | బీర | నాకు |
| 3. | తిందువు | బువ్వ | కిష్టమ్మా |
| 4. | కిష్టమ్మా | పనియేమి | ఆవూళ్ళో |

6. కింది వాటిని జతపరచండి.

| అ | ఆ |
|---|---|
| 1. కంచికి | అవ్వ |
| 2. కంచిలో | బీర |
| 3. తోటలో | కిష్టమ్మా |
| 4. మొక్కేను | పోతావా |
| 5. వార్తలేమి | కామాక్షమ్మకి |

@KTBS NOT TO BE REPUBLISHED

✽✽✽✽✽

పాఠం -18

# హస్తకళలు

Q5D1K4

- జి. సుమలత. ఆర్. రెడ్డి

(మరుగుబడిపోతున్న స్వదేశీ హస్తకళల గొప్పతనం గురించి విద్యార్థులకు సంభాషణ ద్వారా తెలియ జేయడమే ఈ పాఠం ఉద్దేశం)

పాత్రలు : చిన్ని - తన్మయి  సాయి - అక్షయ్  అక్క - శ్రీవాణి
బావ - ఉపేంద్ర  నాన్న - రవీంద్ర

*[చిన్ని, సాయి ఇంటి ఆవరణలోని పూదోటలో దాగుడుమూతలు ఆడుకుంటున్నారు. ఇంతలో కారు వచ్చి ఆగింది. అందులో నుండి వాళ్ళ అక్కా-బావలు దిగారు. వాళ్ళు ఉద్యోగరీత్యా హైదరాబాదులో స్థిరపడ్డారు. వారిని చూడగానే పిల్లలు చాలా సంతోషపడ్డారు. వెంటనే పిల్లలు అక్కా బావల చేతుల్లోని సామానులు అందుకొని ఇంట్లోకి వచ్చారు. అక్క పెట్టె తెరచి పూలవాజులు, గాజులు, దేవుడి విగ్రహాలు, తివాచీలు, చెక్కబొమ్మలు, తోలు బొమ్మలు, అల్లికలు, ఫిలిగ్రీ, వర్ణచిత్రాలు... తదితర వస్తువులను పిల్లలకు ఇచ్చి, వాటి పేర్లను తెలిపింది.]*



పిల్లలు : అక్కయ్యా! ఇవన్నీ చాలా బాగున్నాయి. ఎక్కడి నుండి తెచ్చారు.

© KTBS NOT TO BE REPUBLISHED

అక్క : ఇవి ఆంధ్రప్రదేశ్‌లో చాలాచోట్ల తయారైన హస్తకళలు. వీటిని హైదరాబాదులోని లేపాక్షి హస్తకళల అమ్మకపు శాలలో తెచ్చాం!

చిన్ని : భలేగుంది. వివిధచోట్ల తయారయ్యే వస్తువులన్నీ ఒకేచోట దొరుకుతాయా?

బావ : అవును. ఈ ఏడు వేసవి సెలవులలో హైదరాబాదుకు రండి. మిమ్మల్ని తీసుకువెళ్ళి చూపించి, ఇంకా మీరు కోరుకున్న వస్తువులన్నీ కొనిపెడతాను.

చిన్ని : థ్యాంక్స్ బావా!

సాయి : బావా!.... బావా!..... ఈ బొమ్మలను వేటితో తయారు చేస్తారు? ఎక్కడ తయారు చేస్తారు.

బావ : వివిధ రకాలైన కొయ్య, లక్క, మట్టి, గడ్డి, తోలు, కాగితపు గుజ్జు, తేలికపాటి లోహాలతో తయారుచేస్తారు. తిరుపతి ఎర్రచందనం బొమ్మలు మైసూరు ఎర్రచందనం బొమ్మలంత ప్రసిద్ధి. ఇక్కడే కాకుండా కొండపల్లి, నిర్మల్, ఏటికొప్పాక, నక్కపల్లిలో తయారుచేస్తారు.

చిన్ని : అక్కా! ఈ గాజులు భలేగున్నాయి. వీటి గురించి చెప్పవా?

వాణి : చిన్న, చిన్న అద్దం ముక్కలు, పూసలు, విలువైన రంగురాళ్ళతో అలంకరించి, తయారు చేస్తారు. హైదరాబాదును సందర్శించే ప్రతివారు ఈ గాజులను కొనుక్కోవాలనుకుంటారు.

సాయి : బావా! ‘‘ఫిలిగ్రీ’’ అంటే ఏమిటి?

బావ : ‘‘వెండి నగిషీ కళ’’ను ఫిలిగ్రీ అంటారు. ఈ కళకు కరీంనగర్ చాలా ప్రసిద్ధి. వీటిని వెండి, సన్నని దారాలతో అతిసున్నితమైన, ఆకర్షణీయమైన వస్తువులు తయారుచేస్తారు. వాటిలో గంధపు గిన్నెలు, పళ్ళాలు, చెవిపోగులు, గొలుసులు, అగరుబత్తి స్టాండులు, పక్షులు-జంతువుల బొమ్మలు ప్రాచీన కాలం నుండి కూడా ప్రసిద్ధిచెందాయి.

చిన్ని : అక్కా! మరి ఈ వర్ణ చిత్రాలు?

వాణి : వీటిని నిర్మల్‌లో తయారుచేస్తారు. ఇవి ప్రపంచ ప్రఖ్యాతి చెందాయి.

NOT TO BE REPUBLISHED © KTBS

ఇవి ఇంటి గోడలకు వేలాడదీస్తే ఇల్లు చాలా అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

*[వాణి మరోపెట్టెలో నుండి పావడాలు, జాకెట్లు తీసి ఇచ్చింది.]*

చిన్ని : అక్కా! ఆహా ఈ పావడాలు, జాకెట్లు భలేగున్నాయే?

వాణి : అవును చిన్నీ! వీటిని హైదరాబాదులోని బంజారా ప్రాంతంలో తయారుచేస్తారు. అక్కడి మహిళలు చిన్న-చిన్న అద్దం ముక్కలు, పూసలతో వస్త్రాలను అందంగా తీర్చిదిద్దడంలో ప్రసిద్ధికెక్కారు. వీరు ఇవే కాకుండా దుప్పట్లు, దిండు కవర్లు, కుషన్ కవర్లు, టేబుల్ క్లాత్‌లు తయారుచేస్తారు.

అమ్మ : వాణీ! అదేమిటే, నాకేమి తీసుకు రాలేదా?

వాణి : ఇదిగో నమ్మా! నీకీ వెండి జరీచీరలు

చిన్ని : ఇవెక్కడ తయారు చేస్తారు?

వాణి : వీటిని ధర్మవరం, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, గుంటూరు, మంగళగిరి.... తదితర ప్రాంతాలలో చేనేత కార్మికులు వారి సృజనాత్మకతకు మెరుగులు దిద్ది, చాలా అందంగా నేస్తారు.

నాన్న : మరి నాకు?

వాణి : ఇదిగో, నాన్నా! ధోవతులు. నీకు తీసుకురాకుంటే మీ అల్లుడుగారు ఊరుకుంటారా?

సాయి : బావా! ఇవెక్కడ తయారుచేస్తారు?

బావ : వీటిని పొందూరులో తయారుచేస్తారు. ఖద్దరు పంచలు, ధోవతులు, చీరలకు పొందూరు ప్రపంచ ప్రఖ్యాతికెక్కింది.

అమ్మ : పిల్లలూ! అక్కా, బావలను ప్రశ్నలతో కాలక్షేపం చేయకుండా, కాళ్ళూ-చేతులూ శుభ్రపరచుకుని రండి అందరూ కలసి భోజనం చేద్దాం.

[అందరూ కలసి చక్కగా భోజనం చేసి, విశ్రాంతి తీసుకుంటారు.]

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కింది పదాలు గట్టిగా చదవండి.**

| | | |
|---|---|---|
| హస్తకళలు | పూలవాజులు | విగ్రహాలు |
| తివాచీలు | బొమ్మలు | ఫిలిగ్రీ |
| గిన్నెలు | పళ్ళాలు | చెవిపోగులు |
| గొలుసులు | అగరుబత్తి | దుప్పట్లు |
| దిండు కవర్లు | టేబుల్ క్లాత్ | కుషన్ కవర్లు |
| పంచలు | ధోవతులు | జరీచీరలు |

**2. కఠిన పదాలకు అర్థాలు.**

హస్తకళలు = చేతి వృత్తులు; వివిధ = చాలా, రకరకాల;
థ్యాంక్స్ = ధన్యవాదాలు; తోలు= చర్మం; వర్ణం = రంగు;
జాకెట్లు = రవికలు; పావడా = లంగా; క్లాత్ = బట్ట

©KTBS
NOT TO BE REPUBLISHED

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. హస్తకళలను వేటితో తయారు చేస్తారు?

జ: ..........................................................................................

2. గాజులు వేటితో తయారు చేస్తారు?

జ: ..........................................................................................

3. ఫిలిగ్రీ అంటే ఏమిటి?

జ: ..........................................................................................

4. వర్ణచిత్రాలను గురించి రాయండి?

జ: ..........................................................................................

5. బంజారా మహిళల గురించి రాయండి?

జ: ..........................................................................................................

6. పొందూరులో ఏమేమి తయారు చేస్తారు?

జ: ..........................................................................................................

**4. కింది ఖాళీలను పూరించండి.**

1. గాజులను విలువైన రంగురాళ్ళతో.................తయారు చేస్తారు.
2. నగిషీ కళను ....................అంటారు.
3. వారి సృజనాత్మకతకు ...................దిద్దుతారు.
4. పొందూరు ...................ప్రఖ్యాతికెక్కింది.

**5. జతపరచండి.**

| | అ | ఆ | |
|---|---|---|---|
| 1. | ఉద్యోగరీత్యా | హస్తకళల అమ్మకపు శాల | [ ] |
| 2. | లేపాక్షి | పావడాలు, జాకెట్లు | [ ] |
| 3. | పొందూరు | వెండి జరీచీరలు | [ ] |
| 4. | ధర్మవరం | హైదరాబాదు | [ ] |
| 5. | బంజారా మహిళలు | ఖద్దరు పంచలు | [ ] |

**6. సూచించినట్లు రాయండి.**

*మాదరి:* దిగారు X ఎక్కారు

పిల్లలు X

తేలిక X

ప్రసిద్ధి X

అందం X

@KTBS NOT TO BE REPUBLISHED

7. **సూచించినట్లు బహువచనాలు రాయండి.**

*మాదిరి:* కళ కళలు

గాజు

గోడ

బొమ్మ

రంగు

వస్తువు

8. **కింది పదాలను మీ సొంత మాటలలో రాయండి.**

1. హస్తం

.............................................................................................................

2. అందం

.............................................................................................................

3. తయారు చేయు

.............................................................................................................

4. ప్రసిద్ధి

.............................................................................................................

5. అభివృద్ధి

.............................................................................................................

6. మెరుగు

.............................................................................................................

9. **పిల్లలూ! మీ ఉపాధ్యాయుల సహకారంతో దగ్గర్లోని హస్తకళల అమ్మకపు శాలను సందర్శించి, నివేదిక తయారు చేయండి.**

✻ ✻ ✻ ✻ ✻

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 19

# అపకారికి ఉపకారం

H9H7C1

- జి. సుమలత. ఆర్. రెడ్డి

*[ఒక ముసలి సింహం ఆకలితో అడవిలో పిల్లుల రాజును తరుముకుంటూ వెళ్ళింది. కాని అది ముసలి సింహం నుండి తప్పించుకుని, పరుగెత్తి అలసిపోయి, దాహంవేసి చెరువు వద్దకు చేరుకుని నీరు త్రాగబోయింది. అది గమనించిన పెద్దపులి, పిల్లుల రాజు మీదికి దుమికింది. పులి బారినుంచి పిల్లి తప్పించుకుని ప్రాణభయంతో చెట్టెక్కేసింది. కాని చెట్టుకింద పులి. పిల్లుల రాజుకోసం నోరు తెరుచుకుని ఉంది. పైన ఎలుగుబంటి ఉంది. పిల్లుల రాజుకు ఏమి చేయాలో తోచలేదు.]*



భల్లూకం: *[పరిస్థితి అర్థం చేసుకుని, జాలిపడి]* పిల్లుల రాజా! నీవు నన్ను శరణు కోరకపోయినా, నా నివాసానికి వచ్చావు. కనుక నిన్ను కాపాడితే, నాకు పుణ్యమే దొరుకుతుంది. నేను క్రూరమృగాన్నయినా, నిన్నేమీ చెయ్యనురా.....! ఈ పళ్ళు ఆరగించి, నా తొడమీద పడుకుని సేద తీర్చుకో!

పిల్లి : *(భయంతో)* అలాగే మిత్రమా! ధన్యవాదాలు. *(పిల్లి భల్లూకం తొడమీద పడుకుని గాఢంగా నిద్రపోయింది).*

పులి: భల్లూకమా! మనం వేటాడి తినే జంతువులలో పిల్లి కూడా ఒకటి. కావున అది మన వైరి. ఎప్పటికైనా మనమే ఆప్తులం. దానిని కిందికి తోసేయ్. దానిని చంపి, దాని మాంసంలో నేను సగం తిని, మిగిలిన సగం నీకిస్తాను.

భల్లూకం: ఇది వైరి జంతువయినా నీకు భయపడి చెట్టెక్కడంవల్ల నన్ను శరణు కోరినట్లే. నమ్మించి మోసం చేయడం మా జాతిలోనే లేదు. దీనిని ఎట్టి పరిస్థితిలోనూ కిందకి తొయ్యను.

© KTBS NOT TO BE REPUBLISHED

**పిల్లి** : *[నిద్ర నుండి మేల్కొని]* నాకు ప్రాణభిక్ష పెట్టినందుకు కృతజ్ఞుడను.

**భల్లూకం** : పిల్లుల రాజా! నేనూ కొంతసేపు పడుకుంటాను. జాగ్రత్తగా ఉండు. పులి ఏం చెప్పినా నమ్మవద్దు' అని చెప్పి పడుకుంది.

**పులి** : *[కొద్ది సేపటి తరువాత]* పిల్లుల రాజా! భల్లూకాన్ని వెర్రిదానివలె నమ్మవద్దు. గతంలో నేనొక పిల్లిని ఇలాగే తరుముకుని రాగా, నీలాగే దానికి అభయమిచ్చి, చివరకు భక్షించింది. నేను వెళ్ళాక, నిన్ను కూడా అలాగే తినేస్తుంది. అందువల్ల భల్లూకాన్ని కిందికి తోసేయ్. దానిని తిని వెళ్ళిపోతాను. అప్పుడు నీకు నావల్లా ఆపద ఉండదు. దానివల్లా ఆపద ఉండదు.

**పిల్లి** : *[పులి మాటలు నమ్మి ]* అలాగే పులిరాజా! ఇదిగో తోసేస్తున్నాను. దీనిని భక్షించి, నీ ఆకలి తీర్చుకుని వెళ్ళిపొమ్ము.

**భల్లూకం** : *[కపట నిద్ర నటిస్తూ, దిగువ కొమ్మను పట్టుకొని]* మిత్రద్రోహీ! అభయమిచ్చినందుకు నాకే అపకారం తలపెడతావా?

**పిల్లి** : *[గజగజ వణుకుతూ]* భల్లూకమా! నా అవివేకాన్ని మన్నించండి.

**భల్లూకం** : పిల్లుల రాజా! నాకు నీవు ద్రోహం తలపెట్టినా నీకు నేను ద్రోహం తలపెట్టను. భయపడవద్దు.

**పులి** : మిమ్మల్ని నమ్ముకుంటే లాభంలేదు. నేను అడవిలోనికి వెళ్ళి, వేటాడి, ఆకలి తీర్చుకుంటాను *[నిరాశతో వెళ్ళిపోయింది.]*

**భల్లూకం** : *[పిల్లితో]* రా! మిత్రమా! నీకు తోడుగా కొంత దూరం వస్తాను. నిర్భయంగా వెళ్ళి, మీ తోటి పిల్లుల దగ్గరకు వెళ్ళు.

**పిల్లి** : భల్లూకమా! నాకు, నా కృతఘ్నతకు ఎంతో సిగ్గుగా ఉంది. జీవితంలో ఎవరికీ ఇలా నమ్మక ద్రోహం చెయ్యను. నన్ను రక్షించినందుకు మరోసారి వేయి ప్రణామాలు.

[పిల్లుల రాజును భల్లూకం తోటి పిల్లుల దగ్గరకు చేర్చింది.]

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కింది పదాలు గట్టిగా చదవండి.**

| | | | |
|---|---|---|---|
| భల్లూకం | పిల్లి | పులి | క్రూరమృగం |
| వేటాడి | జంతువు | మాంసం | ప్రాణభిక్ష |
| వెర్రి | అభయం | భక్షించి | ఆకలి |
| ద్రోహం | నిర్భయం | కృతజ్ఞత | కృతఘ్నత |

**2. కఠిన పదాలకు అర్థాలు.**

భల్లూకం = ఎలుగుబంటి; శరణు = రక్షణ; మృగం = జంతువు;
వైరి = శత్రువు; భక్షించింది = తినింది; కపట నిద్ర = దొంగ నిద్ర;
అవివేకం = తెలివి తక్కువతనం; నిర్భయం = భయం లేకుండా;
ద్రోహం = మోసం

@KTBS NOT TO BE REPUBLISHED

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. పిల్లుల రాజును ఎవరు రక్షించారు?

జ: ..........................................................................................

2. పడుకున్న భల్లూకాన్ని చూసి, పిల్లితో పులి ఏమంది?

జ: ..........................................................................................

3. పులి మాటలు నమ్మి, పిల్లి ఏం చేసింది?

జ: ..........................................................................................

4. ద్రోహం తల పెట్టిన పిల్లితో భల్లూకం ఏమంది?

జ: ..........................................................................................

5. భల్లూకం పిల్లిని నిర్భయంగా వెళ్ళమన్నందుకు పిల్లి ఏమంది?

జ: ..........................................................................................................

6. ఈ కథలోని నీతి గురించి రాయండి.

జ: ..........................................................................................................

**4. కింది ఖాళీలను పూరించండి.**

1. తొడమీద పడుకుని ..................నిద్ర పోయింది.
2. నమ్మించి, మోసం చేయడం మా .................లేదు.
3. నాకు ప్రాణభిక్ష ..................కృతజ్ఞుడను.
4. భల్లూకాన్ని .................వలె నమ్మవద్దు.
5. భల్లూకమా! నా ................మన్నించండి.
6. నా కృతఘ్నతకు ఎంతో .................ఉంది.

@KTBS
NOT TO BE REPUBLISHED

**5. జతపరచండి.జ**

| | అ | ఆ | |
|---|---|---|---|
| 1. | అది | మనమే ఆప్తులం | [ ] |
| 2. | వెర్రిదానివలె | కపట నిద్ర | [ ] |
| 3. | ఎప్పటికైనా | మనవైరి | [ ] |
| 4. | భల్లూకం | కృతఘ్నత | [ ] |
| 5. | పిల్లి | నమ్మవద్దు | [ ] |

**6. సూచించినట్లు వ్యతిరేక పదాలు రాయండి.**

*మాదరి:* భయం X నిర్భయం

క్రూర X ..............................

వైరి X ..............................

కృతజ్ఞుడు X ..............................

అపకారం X ..............................

**7. సూచించినట్లు బహు వచనాలు రాయండి.**

*మాదరి:* మానవుడు   మానవులు

స్త్రీ

పులి

పిల్లి

భల్లూకం

సింహం

**8.**
- ఉపాధ్యాయుల సహాయంతో మీరే పాఠంలోని పాత్రలుగా అభినయించండి.
- ఇలాంటివి మరికొన్ని సంభాషణ రూపంలోగల కథలలో చిన్న చిన్న పాత్రలు వేసి అభినయించండి.

✻✻✻✻✻

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 20

# ఐకమత్యం

J7U9D4

అనగనగా ఒక అడవిలో ఒక మర్రి చెట్టు ఉంది. ఆ చెట్టు మీద చాలా పక్షులు నివసిస్తున్నాయి. రామచిలుకలు, పిచ్చుకలు, గోరింకలు, కోయిలలు, కాకులు ఇలా ఎన్నో పక్షులు చెట్టుకొమ్మల్లో గూళ్ళు కట్టుకొన్నాయి. పొద్దు పొడవగానే పక్షులన్నీ రెక్కలు రెపరెపలాడిస్తూ ఆహారం కోసం ఎగిరి పోయేవి. గూళ్ళలో పక్షిపిల్లలు మాత్రం ఉండేవి. పొద్దుగూకేటప్పటికి పక్షులన్నీ గూళ్ళు చేరేవి. తెచ్చిన ఆహారాన్ని పిల్లలకు పెట్టేవి. కోయిలలు కమ్మని పాటలు పాడేవి. రామచిలుకలు చిన్నచిన్న పలుకులు పలికేవి. ఆ పక్షులు సుఖంగా జీవిస్తుండేవి.



ఒకరోజు పక్షులన్నీ చేరి చిలుకమ్మకు గోరింకకు పెళ్ళిచేసాయి. అప్పుడు కోయిలలు పెళ్ళిపాటలు పాడాయి. చిలుకలు పేరంటం చేశాయి. మిగిలిన పక్షులు వచ్చిన వారికి విందు భోజనాలు పెట్టాయి. అన్నీ కలిసి సంతోషంగా పెళ్ళివేడుక జరుపుకొన్నాయి. ఆ సమయంలో రెండు గద్దలు ఆ చెట్టుమీద వాలి ముక్కులతో పక్షులను పొడవడం మొదలుపెట్టాయి. వెంటనే పక్షులన్నీ భయంతో చెల్లాచెదరు అయ్యాయి. గద్దలు కొన్ని పక్షి పిల్లల్ని కాళ్ళతోను, ముక్కులతోను గుచ్చి పట్టుకొని ఎగిరిపోయాయి.



పారిపోయిన పక్షులు తిరిగివచ్చి తమ పిల్లల్లో కొన్ని లేకపోవడం చూసి దుఃఖించాయి. అవి దిగులుతో రాత్రంతా నిద్రపోలేదు. వాటికి ఏం చేయాలో తోచలేదు. చెట్టు విడచి వెళ్ళిపోవడం తప్ప, వేరేమార్గం లేదనుకున్నాయి. కాని ఇన్నాళ్ళుగా ఎంతో స్నేహంగా కలసి మెలసి ఉన్న తాము చెట్టువదలి వెళ్ళిపోవడానికి ఇష్టపడలేదు. ఎలాగైనా గద్దల నుంచి తమను తాము కాపాడుకొని, వాటికి గుణపాఠం చెప్పాలనుకొన్నాయి. ఆ పక్షులన్నీ కలసి ఒక ఉపాయం ఆలోచించాయి.

మరునాడు సాయంకాలం పక్షులన్నీ చెట్టు కొమ్మల్లో దాక్కొన్నాయి. ఆకాశంలో గద్దల గుంపు కనబడింది. వెంటనే పక్షులన్నీ చిత్రవిచిత్ర ధ్వనులు చేయడం మొదలు పెట్టాయి. గోరింకలు డప్పుల శబ్దాలను అనుకరించి గట్టిగా అరిచాయి. చెట్టుమీదకు దిగబోయిన గద్దలకు వింత స్వరాలతోపాటు డప్పులమోతలు కూడా వినిపించాయి. ఆ చెట్టు దగ్గరలో వేటగాళ్ళ గుంపు ఉందని గద్దలు అనుకొన్నాయి. అవి భయంతో వెంటనే పైకి ఎగిరిపోయాయి. అలా రెండు రోజులు డప్పుల మోతలు, విచిత్రధ్వనులు విన్న గద్దలు ఇక అటువైపు రావడం మానివేశాయి.

పక్షులు హాయిగా ఎప్పటిలాగే ఆడుతూ పాడుతూ స్నేహంగా జీవించసాగాయి. స్నేహంతో ఐకమత్యంగా ఉన్న పక్షులు ఉపాయంతో ప్రమాదం నుండి తమనుతాము కాపాడుకొన్నాయి.

స్నేహంతో కలసి మెలసి ఉండటంవల్ల ఎంతలాభం ఉంటుందో ఈ కథ వల్ల మనకు తెలుస్తుంది.

## అభ్యాసాలు

**1. కింది పదాలు గట్టిగా చదవండి.**

జువ్విచెట్టు, పక్షులు, ఆహారం, భోజనాలు,

గుణపాఠం, ఉపాయం, ధ్వనులు, డప్పుమోతలు

**2. కఠిన పదాలకు అర్థాలు.**

దిగులు = విచారం; గూడు = నివాసం; గుణపాఠం = బుద్ధి చెప్పడం;
ఐకమత్యం = కలసి మెలసి ఉండడం

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. పక్షులు ఎక్కడ నివసిస్తున్నాయి?

జ. ........................................................................................................

2. కమ్మని పాటలు ఎవరు పాడారు?

జ. ........................................................................................................

3. చిలుక, గోరింకకు పెళ్ళిచేసింది ఎవరు?

జ. ........................................................................................................

4. గద్దలను చూసి పక్షులు ఎటువంటి ధ్వనులు చేశాయి?

జ. ........................................................................................................

5. గద్దలు చెట్టు వద్ద ఎవరున్నారని అనుకొన్నాయి?

జ. ........................................................................................................

@KTBS NOT TO BE REPUBLISHED

3. కింది ప్రశ్నలకు రెండు / మూడు వాక్యాలలో సమాధానాలు రాయండి.

1. మర్రిచెట్టుపై ఏయే పక్షులు గూడు కట్టుకొన్నాయి?
2. పొద్దు పొడవగానే పక్షులు ఏం చేసేవి?
3. పక్షులన్నీ చెట్టుపైన ఎలా గడిపేవి?
4. చిలకమ్మ గోరింకల పెళ్ళి వేడుకలు ఎలా జరిగాయి?
5. ఈ కథలో నీతి ఏమిటి?

4. సరియైన పదాలతో ఖాళీలను నింపండి.

( రెపరెప, రాత్రంతా, జువ్వి, భోజనాలు )

1. అడవిలో.............చెట్టు ఉంది.
2. పక్షులన్నీ రెక్కలు............లాడిస్తూ మేలుకొనేవి.
3. విందు...............పెట్టాయి.
4. దిగులుతో....................నిద్రపోలేదు.

©KTBS NOT TO BE REPUBLISHED

5. జతపరచండి.

| | అ | ఆ |
|---|---|---|
| 1. | రామచిలుకలు | కావు కావు అంటాయి. |
| 2. | కోయిలలు | కిచ కిచ అంటాయి. |
| 3. | పిచ్చుకలు | కమ్మని పాటలు పాడేవి. |
| 4. | గద్దలు ముక్కుతో | రక్కుతాయి. |
| 5. | కాకులు | చిన్న చిన్న పలుకులు పలికేవి. |

**6. కింది పట్టికలోని అక్షరాలతో పాఠంలోని కొన్నిపదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| దుః | కో | క్క | యి |
| ని | ఖం | ల | లు |
| రె | ద్ర | పో | లే |
| ఱ | ఠం | గు | పా |

*ఉదా:* 1. కో - కోయిలలు

2. దుః - ....................

3. ని - ....................

4. రె - ....................

5. గు - ....................

**7. కింది వాక్యాలలో పేర్లకు బదులుగా వచ్చిన పదాలను చదివి రాయండి.**

మర్రిచెట్టు మీద చాలా పక్షులు ఉన్నాయి. అవి పొద్దుపొడవగానే రెక్కలు రెపరెపలాడిస్తూ మేలుకొనేవి. గూళ్ళలో పక్షిపిల్లలు మాత్రం ఉండేవి. వాటికి పక్షులు ఆహారాన్ని తెచ్చిపెట్టేవి. కొంతసేపు అయిన తర్వాత తిరిగి వచ్చిన పక్షులకు తమ పిల్లలు కనిపించలేదు. గద్దల నుంచి తమను తాము కాపాడుకోవాలను కొన్నాయి.

[పేర్లకు బదులుగా వాడే మాటలను సర్వనామాలు అంటారు]

*ఉదా:* అవి

1.

2.

3.

**సూచన :**

ఈ కథకు సంబంధించిన బొమ్మలను విద్యార్థులచేత సేకరింపజేసి, వాటి ఆధారంగా కథ చెప్పించండి.

నిదానమే ప్రధానం

NOT TO BE REPUBLISHED @KTBS

# అకారాది క్రమంలో పదాలు - అర్థాలు

**అ**

అంగము - అవయవము
అంచు - కొన, చీరచెరగు
అండము - గ్రుడ్డు
అంధము - చీకటి
అంబిక - తల్లి, పార్వతి
అంబుధి - సముద్రము
అక్కర - అవసరం
అక్కసు - కోపము
అక్షరము - నాశనము లేనిది
అగ్రజుడు - అన్న
అచ్చు - స్వరము
అవార్డు - బహుమతి
అలంకారాలు - సింగారాలు
అత్యాశ - పేరాశ
అనుభూతి - అనుభవం
ఆభరణము - నగ
అనువు - అనుకూలం
అభినయించు - నటించు

**ఆ**

ఆంధ్రుడు - తెలుగువాడు
ఆకాంక్ష - కోరిక
ఆగ్రహము - కోపము
ఆదరణము - మన్నించుట
ఆచార్యుడు - గురువు
ఆదర్శం - మాదిరి
ఆసక్తి - ఆపేక్ష
ఆసనము - పీట
ఆహారము - భోజనము
ఆసరా - ఆధారం
ఆయువు - ఆయుస్సు
ఆనకట్ట - ఏటి అడ్డుకట్ట
ఆది - మొదలు
ఆప్తుడు - బంధువు
ఆపు - అడ్డగించు

**ఇ**

ఇంచుక - కొంచెము
ఇంతి - స్త్రీ

ఇక్కట్టు - ఆపద
ఇచ్ఛ - కోరిక
ఇల్లు - గృహము
ఇహము - ఈ లోకము
ఇల్లాలు - ఇంటి యజమానురాలు

**ఈ**

ఈతడు - ఇతడు
ఈమె - ఈ స్త్రీ
ఈర్ష్య - అసూయ
ఈల - కూత, ధ్వని
ఈశ్వరి - పార్వతి
ఈసు - ఓర్వలేని తనము
ఈశుడు - శివుడు

**ఉ**

ఉత్సాహం - సంతోషం
ఉత్తరం - జాబు, దిక్కు
ఉన్నతం - గొప్పతనం
ఉత్సవం - పండుగ
ఉద్యమం - పోరాటం

**ఊ**

ఊత - ఆధారం
ఊహించు - ఆలోచించు
ఊదర - పొద

@KTBS NOT TO BE REPUBLISHED

ఊపిరి - శ్వాస
ఊహ - ఆలోచన

ఎ

ఎండ - సూర్యప్రకాశము
ఎగతాళి - గేలి, పరిహాసము

ఏ

ఏకీభావము - ఐక్యమత్యం
ఏలిక - రాజు

ఐ

ఐకమత్యము - ఏకమతిత్వము
ఐందవి - సరస్వతి

ఒ

ఒంటరి - ఏకాకి
ఒజ్జ - ఉపాధ్యాయుడు

ఓ

ఓంకారము - ప్రారంభము

ఔ

ఔదార్యము - ఉదారత్వము

క

కంకణము - చేతినగ
కంగారు - కలవరపాటు
కంఠీరవము - సింహము
కీర్తి - ఖ్యాతి

ఖ

ఖండం - భాగం
ఖడ్గము - కత్తి
ఖరము - గాడిద
ఖండబిందువు - అరసున్న

గ

గంగ - నీరు
గంగి - సాధువైన ఆవు
గంధకము - పసుపు రంగుగల ఖనిజ వస్తువు
గణపతి - వినాయకుడు

ఘ

ఘంట - గంట
ఘటము - కడవ
ఘనుడు - గొప్పవాడు
ఘటిక - చిన్నకొండ

చ

చలనం - కదలిక
చెలిమి - స్నేహం
చక్కన - అందము

జ

జిహ్వ - నాలుక
జీతము - వేతనము
జీవనం - బ్రతుకు

ట

ట - టక్కరి
టీక - వివరణ
టంకసాల - నాణెములు ముద్రించుచోటు

డ

డబ్బు - ధనము
డెక్క - గిట్ట

ఢ

ఢంకా - ఢక్కా

@KTBS NOT TO BE REPUBLISHED

**ఐ**

ఐ - ఒక అక్షరము

**త**

తండ్రి - జనకుడు
తక్కువ - కొరత
తగవు - వివాదము

**ద**

దండ - హారము
దండము - నమస్కారము
దండోరా - చాటింపు
దంతి - ఏనుగు

**న**

నగ - భూషణము
నగవు - నవ్వు
నడత - ప్రవర్తన
నశించు - నాశనమగు

**ప**

పంకజము - తామర
పంకము - పాపము
పక్షము - రెక్క

**బ**

బండి - రథము
బంతి - చెండు
బడలిక - అలసట

**మ**

మకరము - మొసలి
మకుటము - కిరీటము

**య**

యక్షుడు - కుబేరుడు
యమున - యమునా నది
యాగము - యజ్ఞము
యుక్తి - ఉపాయము
యోగ్యత - అర్హత

**ర**

రంగవల్లి - ముగ్గు
రకము - విధము
రక్తము - నెత్తురు
రజకుడు - చాకలివాడు
రద్దు - తీసివేత

**ల**

లంక - దీవి
లత - తీగ
లేగ - లేత దూడ

**శ**

శంకు స్థాపన - ప్రారంభానికి గుర్తుగా రాతిపలకను వేయుట
శ్రద్ధ - ఆసక్తి
శిల్పి - శిల్పాలు చెక్కువాడు
శోకం - దుఃఖం

**స**

సరిహద్దు - పొలిమేర
సమకూరు - లభించు
సిరులు - సంపదలు
సుగుణం - మంచిగుణం
సుధ - అమృతం

**హ**

హడలెత్తు - భయపడు
హర్షం - సంతోషం

✻ ✻ ✻ ✻ ✻

@KTBS NOT TO BE REPUBLISHED

**NOTE**

@KTBS
NOT TO BE REPUBLISHED

## NOTE

@KTBS
NOT TO BE REPUBLISHED